తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
29 నవంబర్ 2024
పేజీలు : 08





## ఆడపిల్లలు అధైర్య పడొద్దు..!

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 28 (జనం సాక్షి)**

ఆడపిల్లలు అధైర్య పడద్దని ఆడపిల్లలు మగవారి పిల్లల కంటే ఎందులోనూ తీసిపోరని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకులూరి మురళి అన్నారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా, మండల కేంద్రమైన కొండాపూర్‌లోని కేజీబీవీ పాఠశాలను, కొండాపూర్ మండలం మల్లెపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని, సంగారెడ్డి హాస్టల్ గడ్డలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ లో కలెక్టర్ , విద్యా కమిషన్ చైర్మన్లు విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. 11లో..

# ఆయిల్ ఫామ్ తోటలు పెంచండి

**లాభదాయక వ్యవసాయంపై అవగాహన కలిగించాలి**

**రైతు పండుగ ద్వారా కొత్త పంటలు, యాంత్రీకీకరణపై రైతులకు అవగాహన**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రానున్న నాలుగు సంవత్సరాలలో రైతుల కోసం ప్రభుత్వం అనుకున్న పనులన్నీ చేసి రైతులతో సెహబాష్ అనిపించుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. గురువారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన "రైతు పండుగ" వ్యవసాయ ప్రదర్శనను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో కలిసి ప్రారంభించారు. ఈ రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాల ప్రదర్శన పై 117 స్టాళ్లు, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం తోపాటు, సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెలకువలను అందించడానికి మహబూబ్ నగర్‌లో ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి లాంటి మేధావులు రైతులకు లాభసాటి వ్యవసాయం ఏ విధంగా చేయాలో ఈ సదస్సులో అవగాహన కల్పిస్తారని అన్నారు. 10లో..

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు



- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
- **ఆటో, జీపు, స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం**
- **డ్రైవర్లు విధిగా ఖాకి చొక్కా ధరించాలి**

**వనపర్తి క్రైమ్ నవంబర్ 28 (జనంసాక్షి)**

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం రోజు కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొత్తకోట సిఐ రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ఎస్పీ ప్రారంభించారు. ఆటో, తుఫాన్,లారీ, ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లకు విద్యార్థులకు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఎవరైనా యాక్సిడెంట్స్, హార్ట్ హటాక్, ఫిట్స్, కరెంట్ షాక్‌కు గురై నప్పుడు అత్యవసర సమయంలో అందించే యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పండర్ శిక్షణ

## కాటన్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణపేట మండలం లింగంపల్లి దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భారీగా పత్తి దగ్ధం అయి కోట్ల రూపాయల నష్టం జరిగింది. మంటలు అంటుకున్న విషయాన్ని గుర్తించిన కూలీలు ఆర్పే ప్రయత్నం చేసిన ప్రయోజనం లేకపోయింది మిల్లులో ఉన్న పత్తి మొత్తం దగ్ధం అయిపోయింది. సంగతనవ్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోగా అప్పటికే పత్తి బూడిద అయుపోయింది. ఈ సంఘటన తెలుసుకున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాటన్ మిల్లు యజమాని శ్రీనివాస్ లాహొటినీ పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. 10లో..

## రైతుల గోస పట్టించుకోని విద్యుత్ అధికారులు


**జనంసాక్షి కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు**

**చిలప్ చేడ్ నవంబర్ 28 (జనంసాక్షి)**

జనం సాక్షి కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు మండల పరిధిలోని గంగారం సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వైర్లు వేలాడడంతో గంగారం అజ్జమర్రి గ్రామాల నుండి వెల్లె వరి ధాన్యం లారీలకు తగలడంతో ఇరు గ్రామాల రైతులు సంబంధిత విద్యుత్ అధికారి అయినా ఏఈకీ తెలియజేశారు. ఏఈ నాకు సంబంధం లేదనే విధంగా


జనంసాక్షి
రైతుల గోస పట్టించుకోని విద్యుత్ అధికారులు

సమాధానం చెప్పుతూ పై అధికారి డిఈని సంప్రదించాలని చెప్పడంతో ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రిపోర్టర్ జనం



సాక్షి పత్రికలో విద్యుత్ అధికారిపై వార్త ప్రచురించడంతో వార్తకు స్పందించి వెంటనే విద్యుత్ అధికారులు పనులను ప్రారంభించారు.



## దీక్షా దివస్‌కు తరలి రావాలి

**నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**

**మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 28 (జనం సాక్షి):**

జిల్లా కేంద్రంలో ఈ నెల 29న జరిగే దీక్షా-దీవస్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉద్యమ నాయకులు ,యువకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునితారెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నర్సాపూర్ మున్సిపల్ పట్టణ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. 10లో..

## రైతు పండుగకు 17 ఆర్టీసీ బస్సుల ఏర్పాటు

**850 మంది రైతుల తరలింపు**

**కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 28(జనం సాక్షి)**



ప్రజా పాలన వియోత్సవాలలో భాగంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ శివారులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతుబంధు కార్యక్రమానికి జిల్లా నుండి 17 ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేసి 850 మంది రైతుల తరలింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. 10లో..



## కుల వివక్ష కోసం జీవితాన్నే ధారపోసిన మహోన్నతుడు పూలే

**బిజినేపల్లి నవంబర్ 28 (జనంసాక్షి)**

సమాజంలోని కులపరమైన వివక్షలను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్నే ధారపోసిన మహోన్నతుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని తాసిల్దార్ శ్రీరాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, కార్యాలయ సిబ్బంది భారతి, రేఖ, భగవంతు, అరుణ, మాధవి, నిరంజన్, మన్నెమ్మ తదితరులు ఉన్నారు.



## ఎస్ఐకీ శుభాకాంక్షల వెల్లువ

**శివ్వంపేట నవంబర్ 28 (జనంసాక్షి)**

శివంపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మధుకర్ రెడ్డిని మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ బాసంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మంతురి రమేష్, చెంది మాజీ సర్పంచ్ నారాయణ, నాయకులు జంగం వెంకటేష్, కంలేగారి సత్యనారాయణ, వెంకటేష్ ముద్దగాళ్ల నర్సింలు, గ్రామ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, గేమ్ సింగ్ నాయక్, గన్య, బద్యు, అబ్దుల్, సోన్నాయి, సారా శివరామగౌడ్, కొత్తపేట మాజీ ఉప సర్పంచ్ లచ్చల్, చింతకుంట శ్రీశైలం తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**బిజినేపల్లి నవంబర్ 28 (జనం సాక్షి)**

మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వేముల కురుమయ్య గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గత వారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని గ్రామానికి చెందిన రేషన్ డీలర్ శెట్టి రాజేష్ గురువారం పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట విష్ణువర్ధన్ రెడ్డి, బంగారయ్య, వెంకటేష్, చెన్నయ్య, చిట్టిబాబు తదితరులు ఉన్నారు

## ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలి

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**

**వనపర్తి బ్యూరో నవంబర్ 28 (జనంసాక్షి)**

వసతి గృహాలలో ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు.గురువారం ఉదయం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి వసతి గృహ సంక్షేమ అధికారి, ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించేల చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం కూరగాయలు ఇతర సరుకుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు త్రాగడానికి వంట చేయడానికి ఫిల్టర్ నీటిని మాత్రమే ఉపయోగించాలని వంటగది ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని వాటిలో ఆహార కమిటీ సభ్యులు సంతకాలు ఉండాలని ఆదేశించారు. రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఆహార నాణ్యత బాధ్యతా వసతి గృహ సంక్షేమ అధికారులదే అని తేడ వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు శ్రీమతి ఎం. జీవిత, ఎస్. రమేష్ గౌడ్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళి

**సంగారెడ్డి, నవంబర్ 28 ( జనం సాక్షి) :**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ యోధుడని, అనగారిన వర్గాల ఆశజ్యోతి , బడుగు బలహీన వర్గ బాంధవుడుగా ప్రజలను నిలిచిపోయాడు అని గుర్తుచేశాడు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు అనంతయ్య, కనకయ్య, ఎక్స్ ఎంపీపీ బైండ్ల అశోక్ కుమార్, ఎంపీటీసీ నందకిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, ఉదయ్, పురుషోత్తం, ప్రమోద్, లక్ష్మణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళలకు మగ్గంలో ఉచిత శిక్షణ

### డిసెంబర్ 6 నుంచి ప్రారంభం

**శివ్వంపేట నవంబర్ 28 (జనంసాక్షి):**

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో నెలరోజుల పాటు మగ్గం పనిలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎస్బీఆర్ ఎస్ఈటీఐ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారని శివంపేట ఐకెపి ఏపిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మగ్గం శిక్షణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ మహిళలు 18 సం,, 45 సం,, లోపు ఉన్న వారు ఈ శిక్షణా కు అర్హులన్నారు. ఈ శిక్షణ సమయంలో మహిళలకు ఉచిత భోజన వసతితో పాటు ఉచితంగా మగ్గం శిక్షణ, వర్క్ కిట్టు ఇవ్వబడతాయన్నారు. ఆసక్తి గల మహిలలు డిసెంబర్ 4లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తుకు ఈ ధ్రువపత్రాలు 1.రేషన్ కార్డ్ జిరాక్స్, 2.ఆధార్ కార్డ్ జిరాక్స్, 3.10 క్లాస్ మెమో జిరాక్స్, 4. నాలుగు పాసు పోర్టు సైజ్ ఫొటోలు, 5.బ్యాంక్ అకౌంట్ వివరాలు జత చేయాలని, పూర్తి వివరాలకు 9704446956, 9490129839 సెల్ నంబర్లను సంప్రదించగలరని ఏపీఎం విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 30న అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

**నారాయణఖేడ్: నవంబర్ 28 (జనంసాక్షి)**



శ్రీరామ మందిర అయ్యప్ప సేవా సమితి నారాయణఖేడ్ ఆధ్వర్యంలో ఈనెల 30న మెగా రక్తాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కాబట్టి రక్త దాతలు ముందుకొచ్చి విజయవంతం చేయగలరని గురు స్వామి కే. శివానంద్, మోహన్ గౌడ్ కోరారు. నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రామ మందిరంలో మధ్యాహ్నం 12 గంటలకు 30 నిమిషాల నుంచి నిర్వహించడం జరుగుతుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు స్వాములు పాల్గొన్నారు. సంప్రదించు ఫోన్ నెంబర్ 63050 43932, 94408 80989

## చేతిరాతపై విద్యార్థులకు అవగాహన

**శివ్వంపేట నవంబర్ 28 (జనంసాక్షి):**



అందమైన చేతి రాత రాయడం ఒక కళ అని ప్రముఖ చేతిరాత నిపుణులు ఏజాజ్ అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని చండీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేతిరాత ఎలా అనే అంశంపై ఉపాధ్యాయుల కోరిక మేరకు గురువారం మోటివేషనల్ స్పీకర్ ఎజాజ్ అహ్మద్ పాఠశాల విద్యార్థులకు అందమైన చేతిరాత మెలకువలు నేర్పించి, అవగాహన కల్పించారు. అలాగే చదువు యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి చేతిరాత ప్రాధాన్యతను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. దయానంద్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అరుణ, గౌరీ శంకర్ శర్మ, వరగంటి సంతోష్ కుమార్, షాబోద్దీన్‌లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా పూలే త్యాగం వల్లే మహిళలు విద్యారంగాల్లో రాణింపు!

**మానవపాడు, నవంబర్ 28 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ నియోజకవర్గం పరిధిలో మానవ-పాడు మండల కేంద్రంలో, గాంధీ సర్కిల్ ల్లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు రాజు, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కేకే మధు మరియు కెవిపిఎస్ కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ 2024-25 పోటీలకు గీతం కబడ్డీ జట్టు

పటాన్చెరువు నవంబర్ 28 (జనంసాక్షి)

ప్రతిష్టాత్మకమైన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ 'కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 2024–25'లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బాలికల జట్టు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఛాంపియన్ షిప్ తమిళనాడులోని కరైకుడిలోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ పోటీలను భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్, అలగప్ప విశ్వవిద్యాలయంలోని ఫిజికల్



ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. గీతం కబడ్డీ జట్టు విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరులో ఉన్న మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అథ్లెట్ల శక్తివంతమైన సమష్టి శక్తిగా డాక్టర్ నారాయణరావు అభివర్ణించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియను అనుసరించి, జట్టు సభ్యులు తమ నైపుణ్యాలను, పోటీతత్వాన్ని ప్రాంతీయ వేదికపై ప్రదర్శించడానికి ఎంపిక చేశామన్నారు. విద్యార్థులలో క్రీడలు, శారీరక ధారుఢ్యాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంటు కోసం సన్నాహకంగా, గీతం ఉన్నతాధికారులు, స్పోర్ట్స్ డైరెక్టర్ తదితరులు జట్టు సభ్యులకు తమ హృదయ పూర్వక మద్దతు, ప్రోత్సాహాన్ని అందించడమే గాక జట్టు సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేసినట్టు తెలిపారు. గీతం జట్టు విజయవంతమైన ఫలితంగా తిరిగి రావాలని వారంతా ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సకినాల బాల్ రాజు మృతి సీపీఐకి తీరని లోటు



◆ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

◆ పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు

చేర్యాల నవంబర్ 28 (జనంసాక్షి):

సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ సకినాల బాల్ రాజు (71) అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు గురువారం గాగిల్లాపూర్ లో ఆయన నివాసంలో పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. ముంబాయి, బీమండి, చేర్యాల ప్రాంతంలో సీపీఐ పార్టీ, చేనేత కార్మిక సంఘం నిర్వహించిన అనేక పోరాటాలలో కీలకపాత్ర పోషించి నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పార్టీ కోసం తుదిశ్వాస వరకు పని చేశారని గుర్తు చేశారు. గత 30 సంవత్సరాలుగా చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకునిగా, సిపిఐ మండల కమిటీ సభ్యునిగా ఒక నిబద్ధత గల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా వ్యక్తిగత ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలే మిన్నగా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన వ్యక్తి బాల్ రాజు అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి కార్మిక వర్గానికి, సీపీఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు. మృతునికి భార్య, ఓ కుమార్తె, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, డివిజన్ నాయకులు కుడిక్యాల బాల్ మోహన్, గ్రామ కార్యదర్శి బింగి పోషయ్య, కుడిక్యాల సంతోష్, రమేష్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.



## కలెక్టరేట్ సిపివో కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంపై విచారణ జరిపించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 28 (జనం సాక్షి )

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిపివో కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలోని సిపిఓ ఆఫీసులో జరిగిన అగ్నిప్రమాదంపై జిల్లా కలెక్టర్‌కు మెయిల్ ద్వారా వినతిపత్రం పంపటం జరిగిందన్నారు.మొన్న సీపీవో కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై పలు రకాల సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. జిల్లా లో ముఖ్యమైన కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదం షార్ట్సర్క్యూట్ వల్ల కార్యాలయంలోని కంప్యూటర్, ఏసీ, కొన్ని ఫైళ్లు దగ్ధమయ్యాయని దీనిపై పలు రకాలుగా అనుమానం తో పత్రికలలో వార్తలు వస్తున్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు.కార్యాలయ సిబ్బంది ట్యూబ్ లైట్ స్విచ్ వేసిన కాసేపు టికి షార్ట్సర్క్యూట్ జరిగిందని అంటున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం కోరుతున్నదని అన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి భా పూలే 134వ వర్ధంతి వేడుకలు

కోహెడ నవంబర్ 28:(జనంసాక్షి):

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్త, బహుజన వర్గాల ఆశా కిరణం మహాత్మా జ్యోతి భా పూలే 134వ వర్ధంతి వేడుకలను కోహెడ మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, సామాజిక కార్యకర్తలు పిడిశెట్టి రాజు, డా.వేల్పుల జయ శంకర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు జిల్లా బిసి సంఘం నాయకుడు ఖమ్మం వేంకటేశం హాజరై పూలే చిత్ర పటానికి నిర్వాహకులతో హాజరైన ప్రతినిధులతో కలిసి పూల మాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల



వెంకట స్వామి, తెలంగాణ సామాజిక రాష్ట్ర బీసీ ఐఖ్య కూటమి కార్యదర్శి గోవిందు సురేష్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తేలు యాదగిరి, ఎస్టీ సంఘం జిల్లా నాయకులు, కేసారం సంపత్ విలసాగరం కృష్ణ, ఎర్రవెల్లి కుమార్, రవి, దేవేందర్, తుపాకుల రాజమౌళి,నారోజు రవీంద్ర చారి, రాజు, కిషోర్, నరేష్, రాజయ్య, నర్సయ్య, ఆటో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నిజాంపేట్ సెప్టెంబర్ 28 (జనం సాక్షి)

అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితులకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. గురువారం మండల కేంద్రానికి చెందిన రాములు 13,500, కాశమ్మ 13,500, మహమ్మద్ మజీద్ 11,000 రూపాయల



చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి, రవీందర్ నాయక్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ సర్పంచ్ రాజు, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, బీసీ సంఘం తాలూకా యువత అధ్యక్షులు దత్తు కురుమ, నాయకులు ప్రవీణ్ రెడ్డి, మక్బూల్, దస్తగిరి, రాములు, పండరి రమేష్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.



## 100 రోజుల పనులతో స్వయం ఉపాధి..!

న్యాల్ కల్, నవంబర్ 28, (జనం సాక్షి) :

అర్హులైన ప్రతి ఒక్కరికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందని, ప్రతి ఒక్కరు ఉపాధి పనులు చేపట్టి స్వయం ఉపాధి పొందాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి సూచించారు. మంగళవారం "ఊరూరా ఉపాధి పనులు" కార్యక్రమంలో భాగంగా న్యాల్ కల్ లో పనులను ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పలు పనులను ప్రారంభించారు. రెండవ రోజు బుధవారం తహసిల్దార్ భూపాల్ , ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్, ఎంపీఓ సురేష్ కుమార్, సహకార సంఘం చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, ఏపీవో రంగారావు, పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, తదితరులు పాల్గొని ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.



## అమీరాబాద్..అంగన్వాడి ఆయాకు పదోన్నతి!

న్యాల్ కల్, నవంబర్ 28, (జనం సాక్షి) :

న్యాల్ కల్ మండలంలోని అమీరాబాద్ అంగన్వాడి కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆయాగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మికి అంగన్వాడి టీచర్ గా పదోన్నతి పొందారని జహీరాబాద్ సిడిపిఓ అంజమ్మ తెలిపారు. బుధవారం అమీరాబాద్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ, మండల సూపర్వైజర్ అనితలు అంగన్వాడి టీచర్ (కార్యకర్త) నియమిస్తూ అనుమతి పత్రాన్ని అందజేశారు. ఇదివరకు అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహించిన సూర్యకాంత 65 సంవత్సరాలు పూర్తి కావడంతో పదవి విరమణ పొందారు. గ్రామానికి చెందిన లక్ష్మీ విద్యార్హతను గుర్తించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపడంతో పరిశీలన అనంతరం టీచర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అమీరాబాద్ గ్రామానికి చెందిన ఆయాగ విధులు నిర్వహించిన లక్ష్మి టీచర్ గా నియామకం పట్ల స్థానిక యువకులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. అంగన్వాడీ కేంద్రం మరింతగా చిన్నారులకు మెరుగైన ఆరోగ్యం, విద్య అందించాలని స్థానిక యువత దృష్టికి తీసుకువచ్చారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజ్.

సదాశివపేట నవంబర్ 28(జనం సాక్షి).

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజ్ అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని, కళాశాల ఆవరణలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని, కుల వ్యవస్థ, మహిళల పట్ల వివక్ష నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మానవపాడులో టిటిడి కళ్యాణమండపం రీఓపెనింగ్

### సమాచారం తెలిపిన పోషిరెడ్డి

**మానవపాడు, నవంబర్ 28 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపంను పోషిరెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, రీ-ఓపెనింగ్ చేశారు. నేటినుండి శుభకార్యంలు చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని, ఎలాంటి శుభకార్యములైన చేసుకోవచ్చు అని కళ్యాణ మండపం స్థలదాత ధర్మరెడ్డి తమ్ముడు పోసిరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. గురువారం ఉదయం కళ్యాణ్ మండపంకి పూజ నిర్వహించి రిఓపెన్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి, వెంకట్రారాముడు, రఘురెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మన్న, నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు

**శ్రీరంగాపూర్ నవంబర్ 28 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తానందు బహుజన జీవితాల్లో వెలుగు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి వేడుకలు శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులర్పిస్తూ ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో బీసీ నాయకులు రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ బుక్క గోపాల్, గుంటి కృష్ణయ్య, వడ్డె బాలస్వామి, గొల్ల బాల్ రాం, జెనిగ నాగన్న, మద్దిలేటి, మధు గౌడ్, పసుల రాజవర్ధన్, కుమ్మరి బాలయ్య, రామరాజు మరియు ఎస్సి పెడరేషన్ జిల్లా కన్వీనర్ బి రమేష్, మండల కన్వీనర్ జె పర్వతాలు, మండల సెక్టార్ కన్వీనర్ జె ఆశన్న, పట్టణ ఉపాధ్యక్షులు కె రవి కుమార్ పట్టణ సెక్టార్ కన్వీనర్ పి శ్రీనివాసులు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన మొక్కలు మలుపులతో ముప్పు

**ఉర్కొండ నవంబర్ 28 (జనం సాక్షి)**

మండలంలోని ఉరుకొండపేట, జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాల మధ్య రహదారులు మూల మలుపులు, రోడ్డు పక్కన దగ్గరగా చెట్లు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. హరితహారం లో పెట్టిన చెట్లతో పాటు రహదారి పక్కన పిచ్చి మొక్కలు పెరగడంతో రోడ్లు ఇరుకుగా మారాయి. గ్రామాల మధ్య ఎక్కువగా మలుపులు ఉండటంతో భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్ర వాహనంపై వెళ్లే వారికి చాలా ఇబ్బందిగా ఉంది. వారానికి ఒకసారి ప్రమాదాలు జరిగి గాయాల పాలైన సంఘటనలు చాలా ఉన్నాయి. కాబట్టి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్యని పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఆన్లైన్ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలి

## సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డేటా ఎంట్రీని పరిశీలించిన కలెక్టర్

**తెలకపల్లి (జనంసాక్షి)**

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం తెలకపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా కుటుంబ వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. తెలకపల్లి మండలంలో 14,891 కుటుంబాలకు నిర్వహించిన సర్వే పత్రాలలో, ప్రతిరోజు 1500



సర్వే పత్రాలను ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంఎ ీ డీవో శ్రీనివాసులు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో తాహసిల్దార్ లకు సూచించారు. తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో చాలా జాగ్రతగా బాక్స్ లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఎంపీడీవోను ఆదేశించారు కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకిర్ అలీ, తెలకపల్లి ఎంపీడీఓ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రైతు సదస్సులో స్టాల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్ 28 (జనంసాక్షి)**

ఈనెల 30న ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన రైతు సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రైతు సదస్సులో పలు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ల ద్వారా అన్నదాతలకు, మహిళా సంఘం సభ్యులకు, నిరుద్యోగ యువతకు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలనుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తారని ఆసక్తి గలవారు స్టాల్స్ ను సందర్శించి వారి వారి వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికారులు, వివిధ కంపెనీల యాజమాన్యం, బ్యాంకుల



అధికారులు, ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో గందరగోళం

## డిఎల్పీవో విచారణ గ్రామస్తుల మధ్య వాగ్వాదం

**హత్నూర, నవంబర్ 28 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి సంబంధించిన ఓటరు జాబితా విషయమై గ్రామస్తుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కోపోద్రిక్తులైన ఇరువురు మాటల యుద్ధంతో తోపులాటకు దిగారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు జరిగాయని ఆరోపిస్తూ ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు సంగారెడ్డి డివిజనల్ పంచాయతీ అధికారి అనిత గురువారం దౌల్తాబాద్ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు.ఓటరు జాబితాకు సంబంధించి గ్రామస్తుల నుండి అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. కొందరు పెద్దమనుషులు అంగబలం,అర్థబలాన్ని ఉపయోగించి జాబితాలోని సుమారు 1336 మంది ఓటర్ల పేర్లను వారికి అనుకూలమైన వార్డుల్లో చేర్చారని గ్రామస్తులు ఆరోపించారు.పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై వారి ఇష్టానుసారంగా ఓటరు జాబితాను సిద్ధం చేశారని వారు డిఎల్పీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విచారణలో తేలిన నిజానిజాల నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేయనున్నట్లు ఆమె చెప్పారు.



## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి నవంబర్ 28(జనం సాక్షి)**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణ పూర్ గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి, కాశి విశాలాక్షి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకట్ రెడ్డి ,నర్సింహా రెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రీను నాయక్, లక్ష్మీపతి నాయక్, సురేష్, కృష్ణ, శేఖర్, శివ పాల్గొన్నారు.

# డిసెంబర్ మొదటి వారంలోగా రైతు భరోసాను అమలు చేయండి

### తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్

**శివ్వంపేట నవంబర్ 28 (జనంసాక్షి):**

రైతులు రబీ సీజన్లో పంట సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని రైతుకు పెట్టుబడి సహాయం కోసం ప్రభుత్వం డిసెంబర్ మొదటి వారంలోగా రైతు భరోసాను అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ పూర్తిగా



కాకపోవడం వానకాలం పంటకు రైతు పెట్టుబడికి రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వకపోవడం రైతులు పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు ప్రవేట్ సంస్థలను ఆశ్రయించి అప్పులు చేసి పంటలు సాగు చేశారని ఆయన గుర్తు చేశారు. వానకాలం వడ్లు ప్రభుత్వం సరైన టైంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు రైతులు దళారులకు విక్రయించుకొని నష్టాల్లో కురుకుపోయారు. ప్రభుత్వం వెంటనే రైతుల పక్షాన ఆలోచించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పడంలో కాదు రైతులకు మేలు చేసి రైతుల పక్షాన నిలవాలని ఇప్పటికే రైతులు అధిక వడ్డీ ప్రవేటు అప్పులు చేసి వానకాలము పెట్టుబడికి వినియోగించి తీవ్రంగా నష్టపోయారన్నారు. యాసంగి పంట ప్రారంభంలోనే రైతు పెట్టుబడి డబ్బులు రైతుల ఖాతాలో వానకాలం, యాసంగి రెండు పంటలకు సంబంధించిన రైతు భరోసాలు ఒకేసారి రైతు ఖాతాలో జమ చేయాలని మైసయ్యయాదవ్ డిమాండ్ చేశారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంబరాలు చేయడం సిగ్గుచేటు





## బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే రైతు సంబరాలు నిర్వహించడం సిగ్గుచేటని మహబూబ్ నగర్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలుపు తానని ఏడాది కావస్తున్న ధరణి సమస్యలు తీర్చడం లేదన్నారు. రైతులకు రైతు భరోసా 15000 ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ఏడాది పూర్తయిన అమలు చేయకుండా రైతులను మోసగించిందని అన్నారు. రైతులు పండించిన పంటకు క్వింటాలకు బోనస్ 500 రూపాయలు ఇస్తానని చెప్పి ఈరోజు వరకు ఒక్క రైతుకు కూడా బోనస్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు సంబరాలు నిర్వహించే అర్హత లేదన్నారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు లేక అసంపూర్తిగా మిగిలిపోయాయని, ఇవేవీ చేయకుండానే రైతు సంబరాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం సభ ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని, ఈ సభల్లో రైతులకు మళ్ళీ మాయమాటలు చెప్పి మోసగించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. రైతు బిడ్డని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంబరాల్లో ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో రైతులకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ డిసెంబరు1నుంచి 5 తేదీ వరకు ప్రతి గ్రామ గ్రామాన బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతు సంబరాలు నిర్వహించే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గని నర్సింలు, కొండయ్య, ఎంబి బాలకృష్ణ, నాగేశ్వర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగేసి రమేష్ కుమార్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్, నాగేశ్వర్ రెడ్డి, నిరంజనమ్మ, పాండురంగారెడ్డి, అంజయ్య, యాదయ్య, శ్రీకాంత్ ,తిరుపతయ్య, మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి,జాజం సుబ్రహ్మణ్యం ,నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ సమస్యలపై మాజీ జడ్పిటిసి రాజేందర్ ప్రసాద్ వినతి

## స్పందించిన ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి

**శ్రీరంగాపూర్ నవంబర్ 28 (జనంసాక్షి)**

శ్రీ రంగాపురం మండలంలో నెలకొన్న పలు సమస్య పై పదిహేను రోజుల క్రితం ఇరిగేషన్ ఎస్ కి మాజీ జెట్పి టీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఇచ్చిన వినతులపై స్పందించి గురువారం రోజున శ్రీ రంగాపురంలో పర్యటించడం జరిగింది. 1). పంట కాలువలపై మరమత్తులు చేయాలనీ, 2)రంగసముద్రం గేట్లు ఎత్తినప్పుడు పంట పొలాలు అంత దెబ్బతింటున్నాయని దీనిని పరిష్కరించాలని, 3)దేవాలయం రోడ్డు నందు ఉన్నటువంటి ఆంజనేయ స్వామి, పారాయణం



పాఠశాల కనుమరుగవ్వకుండా ఆలయ ప్రొటెక్షన్ వాల్ గుండా రిజర్వాయర్ బండ్కు రహదారి కలుపుట దానిపై చర్యలు తీసుకోవడం గురించి అధికారుల దృష్టికి తీసుకురావడం, 4).రంగసముద్రంరిజర్వాయర్ బండ్ పైన రోడ్డు నిర్మించాలని,5)శ్రీరంగాపురం రంగనాయక స్వామి ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నందున అన్ని రకాలుగా అభివృద్ధి చేయటం సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, కేశవ రావు, కిరణ్ కుమార్, రాము, తహసీల్దార్ మురళీధర్ గౌడ్, ఆర్ఐ రాధాకృష్ణ, తోపాటు శ్రీ రంగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంధర్,, తెలుగు విష్ణు, రామరాజు మద్దిలేటి, శ్రీరంగాపూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు గంగాధర్ సేరుపల్లి మూరకొండ ఈశ్వరయ్య, బహుజన. రమేష్ రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజల సౌకర్యార్థం మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ లను ఏర్పాటు చేస్తామని పమహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డులోని గోల్ మజీద్ ప్రాంతంలో 45 లక్షల వ్యయంతో, 26 వ వార్డులోని హబీబ్ నగర్ లో 8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ళతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు రాకుండా, అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని, అలాగే పిల్లలను విధిగా పాఠశాలకు పంపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్లు జలీల్, మహబూబ్, జాజిమొగ్గ నరసింహులు, ఖాజాపాషా, రాషిద్ ఖాన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, అన్వర్, ఫయాజ్, అజార్, ఖాదర్, సాధతుల్లా, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓను సన్మానించిన కళా వేదిక సభ్యులు

**వనపర్తి కలెక్టరేట్ నవంబర్ 28 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా విద్యా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అబ్దుల్ ఘనిని సాహితీ కళా వేదిక సభ్యులు గురువారం జిల్లా విద్య కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా కళావేదిక పక్షాన తాము నిర్వహిస్తున్న అనేక సాహిత్య సాంస్కృతిక విద్యా సంబంధిత కార్యక్రమాల గూర్చి వివరించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అవసరమైనపుడు కళా వేదిక సభ్యుల సహకారాన్ని అందుకుంటామని డిఇఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ సూర చంద్ర శేఖర్,అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస రావు,ఎంఈఓ మద్దిలేటి, వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన రజక రిజర్వేషన్ సమితి సభ్యులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్, పట్టణ అధ్యక్షులు బాలు బండార్, పట్టణ కార్యనిర్వహణ అధ్యక్షులు నాగేష్, రజక రిజర్వేషన్ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్‌కి వినతి

**కల్వకుర్తి నవంబర్ 28(జనం సాక్షి)**

కల్వకుర్తిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఇల్లు అప్పచెప్పాలని గురువారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద జాయింట్ కలెక్టర్‌ని కలిసి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సంఘం ఆధ్వర్యంలో 240 మంది లబ్ధిదారుల తరఫున వినతి పత్రం ఇవ్వటం జరిగినది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించి దాదాపు 18 నెలలు గడుస్తున్నదని ఇప్పటికే ఒక దఫా వాటర్ ట్యాంకులు డామేజ్ అయినావని కలెక్టర్ ని ఎమ్మెల్యే ని కలవటంతో పెండింగ్‌లో ఉన్నటువంటి పనులన్నీ చేయించారని ప్రస్తుతం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఇండ్లు అప్పచెప్పితే పేదలకు ఇంటి అద్దెలు కట్టే భారం తగ్గుతుందని అన్నారు. యావరేజ్ గా 3000 చొప్పున ఇంటి అద్దెలు నెలకు కడుతున్నారు అని ఇప్పుడు ఇస్తారా అప్పుడు ఇస్తారని నెలలకు నెలలు కండ్లకు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారని దయచేసి ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్ ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నరసింహ, కోశాధికారి శ్రీనివాసులు, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.




# ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన అనిల్ గౌడ్

**మాగనూర్ నవంబర్ 28 (జనం సాక్షి):**

మాగనూరు మండల నూతన విద్యాధికారిగా అనిల్ గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పిఆర్‌టియు మాగనూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఎం ఈ ఓ ను సన్మానించారు.కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరసింహారెడ్డి ,జిల్లా గౌరవాధ్యక్షులు తిరుపతి, మాగనూర్ మండల అధ్యక్షులు బలరాం, ప్రదాన కార్యదర్శి ఈ తిమ్మన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ప్రశాంత్ కుమార్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రాజిరెడ్డి, ఎంఆర్సి స్టాఫ్ ఎంఐఎస్ స్వప్న, సిఆర్‌పిలు ఎల్లా గౌడ్, కృష్ణ ఐఈడి తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ, గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని, అందరి సమన్వయం, సహకారంతో మండల విద్యాభివృద్ధికి పాటుపడదాం అన్నారు.



## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**మఖ్తల్ నవంబర్ 28 (జనంసాక్షి)**

డిసెంబర్ 1వ తేదీ న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లలో జరిగే మాలల సింహగర్జన సభకు భారీ ఎత్తున మాల సోదరులు కదిలి రావాలని మక్తల్ మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి బాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బండారి కథలప్ప, బండారి ఆనంద్, బండారి భీమేష్, బండారి రవి, బండారి మల్లేష్, బండారి పెద్ద మాదేవ్, బండారి చిన్న మాదేవ్, కొప్పుల ఉదయ్, బండారి కొత్త మాల రాజు, బండారి కొత్త మాల చెన్నప్ప, బ్యాగరి నరసింహ, బండారి మని, బండారి నాని, ఉదయ్,మరియు పాల్గొన్నారు.

## మరికల్ మండలంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



మరికల్ మండలంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయాలని బిజెపి మండల నాయకుడు రాజేశ్ యాదవ్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. అందుకోసం మరికల్ మండలంలోని చిత్తనూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 97, 163 లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికై అక్టోబర్ 21వ అప్పటి ఆర్డీవో మధుమోహన్, తహసిల్దార్ జామిల్ స్థల పరిశీలన చేశారనీ అన్నారు.కానీ తీరాచుస్తే ఇప్పుడు ఆ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ధన్వాడలో ఏర్పాటు చేసేందుకు కుట్ర జరుగుతున్నదని అన్నారు. చఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు కావాల్సిన పాఠశాల, ధన్వాడకు వెళ్తుంటే, మరికల్ మండల అధికార పార్టీ నాయకులు ఏం చేస్తున్నట్లనీ ప్రశ్నించారు. మన మరికల్ పరిస్థితి ఇంతేనా గతంలో మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల ఇలా అన్నీ కోల్పోయాం అని ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాల కూడా తరలి వెళ్తుంటే చోద్యం చూస్తున్న అధికార పార్టీ నాయకులు, ఎన్నికల్లో అది చేస్తాం, ఇది చేస్తాం అభివృద్ధి చేస్తామని ప్రజల దగ్గర ఓట్లు వేసుకోవడం కాదు మరికల్ మండల కేంద్రానికి అన్ని కార్యాలయాలు, విద్యాలయాలు తీసుకురావాలనీ డిమాండ్ చేశారు.లేక పోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



## కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్ మురళి గౌడ్

**శ్రీరంగాపూర్ నవంబర్ 28 (జనంసాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తాసిల్దార్ మురళి గౌడ్ ఆర్ఐ రాధాకృష్ణ పాఠశాలలో విద్యార్థినిలకు ఇస్తున్నటువంటి బియ్యము మరియు వండినటువంటి ఆహారాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు ఇస్తున్న ఆహారంపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని సక్రమంగా అందించాలని కూరగాయలను తదితర వస్తువులను తాజాగా ఉండే విధంగా చూడాలని వంట షాలను పరిసరాలను కూడా పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు కలుషితమైనటువంటి ఆహారము కాకుండా మంచి పౌష్టికాహారాన్ని అందించాలని తాసిల్దార్ మురళి గౌడ్ కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ వాణి సూచించారు.

# దారి అధ్వాన్నం..రోడ్డు పైనే ప్రసవం..!

### ఆటోలో ఆడబిడ్డ జననం.. తల్లి, బిడ్డ క్షేమం"..!

### ఆరు మాసాల్లో రెండు ఘటనలు..!

**ఝరాసంఘం, నవంబర్ 28, (జనం సాక్షి) :**

ఆ పల్లె తాండ రోడ్డు తండా వాసులకు పెను శాపంగా మారింది. అనారోగ్యం, ప్రమాదాలు, విద్య, ఉపాధి, తదితర అవసరాల కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని, ప్రమాదమని తెలిసి ప్రయాణం సాగించిన సకాలంలో గమ్యానికి చేరుకోలేని దుస్థితి ఆ రోడ్డుది. ప్రభుత్వాలు, పాలకులు మారిన గుంతలు, మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నోచుకోవడం లేదు. తండా వాసులకు బీటీ రోడ్డు అందని ద్రాక్షగా మారింది. అధ్వానంగా మారిన ఆ రోడ్డుపై ఆరు నెలల వ్యవధిలోనే రోడ్డు పైనే ప్రసవాల ఘటన





చోటు చేసుకుంది.

### రోడ్డు పైనే ప్రసవం..తల్లి బిడ్డ క్షేమం..!

సంగారెడ్డి జిల్లా, ఝరాసంఘం మండలం, పూర్యా నాయక్ తాండాకు చెందిన గర్భిణి బానోతు స్వప్న గురువారం ఉదయం తీవ్రమైన పురిటి నొప్పులతో అస్వస్థతకు గురయ్యారు. 108 వాహనం సకాలంలో అందుబాటులో లేకపోవడంతో కుటుంబీకులు శాంతా బాయి (స్వప్న అత్త) ఓ ఆటోలో గర్భిణీ స్వప్నను ఉదయం ఆరున్నర గంటల సమయంలో పూర్య నాయక్ తండా రోడ్డు మార్గాన ఝరా సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళుతున్న క్రమంలో ఉదయం 7:30 గంటల సమయంలో పురిటి నొప్పులు అధికమవడంతో రోడ్డు పైనే ప్రసవించింది. శాంతాబాయి, అన్నిబాయిలు ఆటో లోనే ప్రసవం చేశారు. ఆటో లోనే స్వప్న ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో శాంతాబాయి, ఆన్ని బాయిలతో పాటు కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. వైద్య సిబ్బంది అవసరమైన చికిత్సలు చేపట్టారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు వైద్యాధికారులు స్పష్టం చేశారు.

# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్

### ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్

**చేర్యాల నవంబర్ 28 (జనంసాక్షి) :**

విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్ అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ అన్నారు గురువారం ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ భారతదేశంలో విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించడంలో ముందుందని భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలియజేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని గాలికి వదిలేయడం వల్ల అనేక సమస్యలకు నిలయంగా విద్యారంగం ఉందని ఈ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని అన్నారు దాదాపు వేలకోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వీటన్నిటిని ప్రతిఘటించడం కోసం ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను సంఘటితం చేసి ఉద్యమాలకు సిద్ధం చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో డిగ్రీ కళాశాలలో జూనియర్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని ప్రభుత్వం సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఆకుల శిరీష, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే యాసిన్, ఎద్దు కార్తీక్, ఇప్ప కాయల మౌనిక, పుల్లని అఖిల, కొడకండ్ల అనూష, మహమ్మద్ నుమన్, స్వర్గం ప్రణయ్ సాయి, ఉప్పరపల్లి పూజ, తేలు వైష్ణవి, గిరుకా అభినవ్, ప్రణయ్, కొలుపుల మమత, అవినాష్ వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు బిజెపి పోరు దీక్ష

**చేర్యాల నవంబర్ 28 (జనంసాక్షి) :**

చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట మండలాలను కలుపుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ గురువారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజారులో పోరు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ..అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ గత నేటి ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని రాష్ట్రంలో



అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత పెద్ద నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రకటన చేయింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జనగామ నియోజకవర్గ నాయకుడు దండ్యాల లక్ష్మారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, నాలుగు మండలాల అధ్యక్షులు మన్నే సత్య వర్ధన్, కాసెట్టి పాండు, నాగరాజు, సంతోష్ కుమార్, మహిళా మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఉమా సురేష్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, బిక్షపతి రెడ్డి, సిద్ధారెడ్డి, బుచ్చి రెడ్డి, బిక్షపతి నాయక్, బాలనర్సయ్య, కాటం సురేందర్, వడ్లకొండ సంజీవులు, మధు, పుట్ట కనకరాజు, మైపాల్, కరుణాకర్, శ్రీనివాస రావు, షాదుల్లా, మల్లేశం,యాదగిరి, కొట్టే చంద్రమౌళి, సత్యనారాయ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్రాంత పోరాట యోధుడు పూలే

### బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీశైలం

**హత్నూర, నవంబర్ 28 (జనం సాక్షి)**

సమసమాజ స్థాపన కోసం జ్యోతి రావు పూలే అలుపెరుగని పోరాటం చేశారని బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో గురువారం బిసి సంక్షేమ సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుడి చిత్ర పటానికి పూష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి కొన్యాల వెంకటేశం, శాంతయ్య, మారుతి, ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.



# మాదనాపూర్ గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

◆ అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ దృష్టి సారించాలి

◆ బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి క్రైమ్ నవంబర్ 28 (జనంసాక్షి)

మదనాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మదనాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్ మరియు విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు 40% పెంచిందన్నారు. ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే, కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు.గతంలో కూడా రెండు సార్లు ఇలాంటి ఘటనలే జరిగాయని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ గారిని కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారంలో ఒకరోజు గురుకుల,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే నిద్రించే కార్యక్రమం చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,అంజన్న యాదవ్, గంధం నాగరాజు, శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.





## చదువుతోనే విద్యార్థుల భవిష్యత్తు

మల్దకల్ నవంబర్ 27(జనంసాక్షి)

మండలంలోని 9,10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు,ప్రత్యేక కార్యాచరణ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్దకల్ మండలములో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో అమరవాయి,పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తుకై కెరీర్ గైడెన్స్, మోటివేషన్ తరగతులు నిర్వహించి, విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అమరవాయి ప్రధానోపాధ్యాయులు నరేష్, పాల్వాయి జిహెచ్ఎం నరసింహస్వామి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల జీవనభృతి ఇవ్వాలి




మక్తల్ నవంబర్ 28 (జనంసాక్షి)

అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా 12000 జీవనభృతిని తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తూ ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఉట్కూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐపీకేఎంఎస్ నారాయణపేటజిల్లా అధ్యక్షులు సలీమ్, ఉపాధ్యక్షుడు చెన్నప్ప మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో 85% చిన్న సన్న కారు రైతుల్లో 50% పైగా వ్యవసాయ కూలీలు ఆధారపడి బతుకుతున్నారు. వీరికి ఏడాది పొడుగునా పని దొరకటం లేదు. దానితో గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోవడం తప్పనిసరి అవుతున్నది. వలస వెళ్లిన చోట అడ్డ కూలీలుగా శ్రమ చేస్తూ గోడ్డు చాకిరి చేసి అర్థాకలిని తీర్చుకుంటున్నారు. వీరికి రక్షణ కల్పించే జీవిత ఏవీ లేవు కేంద్ర ప్రభుత్వము 45 లక్షల కోట్ల బడ్జెట్లో, 2.91 లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బడ్జెట్లో గాని వ్యవసాయ కూలీలకు కేటాయించింది ఏమీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో తామే అధికారంలోకొస్తే వ్యవసాయ కూలీలకు 12,000 జీవన భృతి ఇస్తామని రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో హామీ ఇచ్చారు. ఏడాది సంబరాలు చేసుకుంటున్న సందర్భంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. కూలి ద్వారా వచ్చే ఆదాయం పైనే బ్రతికే వ్యవసాయ కూలీలు మూడెకరాల లోపు ఉండే వ్యవసాయదారులు కూలి పైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. వీరి జీవన పరిస్థితులు ఘోరంగా తయారయ్యాయి. ప్రభుత్వం ఇస్తున్న బీడీ గీతా చేనేత కార్మికులకు ఇచ్చే విధంగానే వ్యవసాయ కూలీలకు పెన్షన్ విధానంగా జీవన భృతికి సంవత్సరానికి 24 వేలరూపాయలు ఇవ్వవాల్సి ఉన్నది. కానీ రేవంత్ రెడ్డి అధికారానికి వచ్చి పది నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా 12000 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ప్రజా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప, మండల కార్యదర్శి కొల్లంపల్లి మల్లేష్, ఉపాధ్యక్షుడు కనకరాయుడు, సహాయ కార్యదర్శులు కే లింగప్ప తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు

మల్దకల్ నవంబర్ 28(జనంసాక్షి)

నంద్యాల జిల్లా సంజామల మండలం పేరుసోముల గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి విష్ణు కంటి క్షేత్రం ఉపాసకులు శ్రీ రామ్మోహన్ స్వామి గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రం,చిత్రపటంలో స్వామీజీకి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆదిశిలా క్షేత్ర మహిమను స్వామీజీకి బ్రహ్మోత్సవాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి పాల్గొన్నారు.



## స్థానిక ఎలక్షన్‌లో బీజేపీ సత్తా చాటాలి

నర్వ (జనంసాక్షి):

నర్వ మండల పరిధిలో శ్రీపురం గ్రామంలో, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి సభ్యత్వల అనంతరం మాట్లాడుతూ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ సర్పంచ్ లు గెలిచే దిశగా కష్టపడాలని, పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలిపారు. యేసమస్య వచ్చిన పార్టీ మీకు అండగా ఉంటుందని మరోమారు గుర్తుచేశారు. అనుకున్న దానికన్నా ఎక్కువ సభ్యత్వలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఖలీల్ పూర్‌లో విద్యుత్ ప్రమాదం..!



నాలుగు ఎకరాల చెరుకు పంట దగ్ధం..!

న్యాల్ కల్, నవంబర్ 28, (జనం సాక్షి) :

విద్యుత్ ప్రమాదంతో నాలుగు ఎకరాల చెరుకు పంట దగ్దమైన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, ఖలీల్ పూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. మంటలకు గాలి అధికమవడంతో పంటను కాపాడు కోలేని పరిస్థితి నెలకొనడంతో దాదాపుగా 90 శాతానికి పైగా పంట పూర్తిగా దగ్ధమైంది. బాధిత కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖలీల్ పూర్ గ్రామానికి చెందిన రైతు సంగన్న 3 ఎకరాలు, రైతు మల్ గొండకు చెందిన ఒక ఎకరా చెరుకు పంట దగ్దమైంది. బాధిత, స్థానిక రైతులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చిన సకాలంలో చేరుకోలేక పోవడంతో పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. సాగులో ఉన్న ల్యాప చెరుకు పంట ఎకరాకు 40/50 టన్నుల మేర దిగుబడి వచ్చే ఆస్కారం ఉందని రైతులు వాపోయారు. ఎకరానికి రూ:40/45 వేల వరకు ఖర్చు చేశామని, మంటల్లో పంటతో పాటు రూ: వేలు విలువ చేసే డ్రిప్పు పరికరాలు సైతం దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక "మాటూర్ గోదావరి గంగా" చక్కర కర్మాగారం ప్రతినిధులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని వివరాలను సేకరించారు. విద్యుత్ ప్రమాదంతో నష్టపోయిన చెరుకు పంటకు పరిహారం అందించి బాధిత రైతులను ఆదుకోవాలని స్థానిక రైతులు ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు



## మాగనూర్ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద

మాగనూర్ నవంబర్28 (జనం సాక్షి):

ఫుడ్ పాయిజన్ తో అతలాకుతలం అవుతున్న నారాయణపేట జిల్లా మాగనూర్ ఉన్నత పాఠశాల ను గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద సందర్శించారు.ఫుడ్ పాయిజన్ గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు ,ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మరుగు దొడ్లు లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆమె వెంబడి ఆర్డీవో రామచందర్, తహసిల్దార్ సురేష్ ,ఎంపీడీవో రహ్మతుద్దీన్, మిల్స్ జిల్లా ఇంచార్జ్ యాదయ్య, ఆర్ఐ శ్రీశైలం పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నాయకులు వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

జనంసాక్షి



## మంత్రులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి)**

మహబూబ్ నగర్‌లో గురువారం రైతు పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.



## జిల్లా విద్యాధికారి అబ్దుల్ గనికి ఘన సన్మానం

**పెబ్బేరు నవంబర్ 28 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ గనికి గురువారం పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు తోపాటు వివిధ మండలాల విద్యాధికారులు ఘనంగా సన్మానించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో లాంచనాప్రాయంగా కలిసినట్లు ఎంఈఓ జయ రాములు తెలిపారు. విద్యా విధానంలో మార్పులు వసతులు తదితరు అంశాలను ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు ఉపాధ్యాయులు పాఠశాలలకు విధిగా హాజరవ్వాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని విద్యాధికారులకు సూచించినట్లు తెలిసింది. ఘనపూర్ ఎంఈఓ శంకర్, పాంగలే మీవో శ్రీనివాసులు వనపర్తి ఎంఈఓ మద్దిలేటి శ్రీరంగాపురం ఎంఈఓ నరసింహా ఎస్ ఓ యుగంధర్ తెలిపారు.



## విద్యార్థులకు సముదాయ స్థాయి ప్రేరణ తరగతులు

**పెబ్బేరు నవంబర్ 27 (జనం సాక్షి)**

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకోసం డా శ్రీనివాస్ వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. గుమ్మడం పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు నర్సింహారావు, శ్రీనివాస్ పదవతరగతి విద్యార్థుల్లో పరీక్షలు అనే భయాన్ని పోగొట్టి ఉత్తేజం పెంపోదించాలని ఉత్సాహం నింపారు. మండల విద్యాధికారి జయరాములు, గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, యాపర్ల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శంకర్ గౌడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం

- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
- **ఘనంగా నారాయణపేట జిల్లా ద్వితీయ మహాసభ**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడుతూ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేటలోని లక్ష్మీ బాంకిట్ హాల్ లో టడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని సందర్భాలలో అండగా ఉంటుందని అన్నారు. యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై మొన్న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యావత్ జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, గుడిగ రఘు, కార్యదర్శి రాజశేఖర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రాములు, దాసరి నారాయణ, కోశాధికారి సంస్థాపురం లింగం, బీ ఎస్. జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్, సిపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, 9వ వార్డు కౌన్సిలర్ మహేష్ కుమార్, తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి అంజిలయ్య గౌడ్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్, అంబేద్కర్ సంఘం నాయకులు పృద్వీరాజ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు డేవిడ్ ప్రసంగించారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో బహిరంగ వేలం పాట



**ఉర్కొండ నవంబర్ 28 (జనంసాక్షి) :**

మండలంలోని ఉరుకొండ పేట గ్రామంలోని శ్రీ పబ్బుతి ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో 2025 సంవత్సరానికి గాను కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు పులిహెూర బహిరంగ వేలం పాట గురువారం రోజు నిర్వహించారు. దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ వీణదారి, ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో కొబ్బరికాయల టెండర్ ఎస్ శ్రీనివాసులు జడ్చర్ల వాస్తవ్యులు 14 లక్షల 80 వేల రూపాయలకు, దేవస్థాన లడ్డు పులిహెూర జె యాదయ్య లింగంపేట వాస్తవ్యులు 18 లక్షల60 వేల రూపాయలకు, వాహనాల పూజ సామాగ్రిని కొండ యాదగిరి ఊరుకొండ పేట వాస్తవ్యులు 10 లక్షల 11 వేల రూపాయలకు, సీల్డ్ కవర్ టెండర్ ద్వారా ముగ్గురు టెండర్లు దక్కించుకున్నారు. మిగతా టెండర్ లైన తలనీలాలు, కిరణం షాపులు, కొబ్బరి చిప్పలు టెండర్లు వాయిదా పడ్డాయి. వాయిదా పడ్డ టెండర్ల తేదీని త్వరలోనే ప్రకటిస్తానని దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు మారుతి రావు,రంగనాథ్, వరలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు నర్సి రెడ్డి, మనోహర్ రెడ్డి, అశోక్, మల్లేష్, దేవాలయ సిబ్బంది, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీలకు ఎంపికైన కల్వరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**వీపనగండ్ల, నవంబర్ 28 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అభినవ్, శరత్ యాదవ్, యశ్వంత్ వనపర్తి జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీ పరీక్షలలో పాల్గొని ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీ పరీక్షలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ శ్రీ పుట్ట పాగ మహేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవుని ప్రవీణ్ కుమార్, జె.వి.వి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ ఆచారి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, బలరాముడు, శ్రీనివాస్ రెడ్డి, బక్కన్న, జితేందర్ గౌడ్ తదితరులు అభినందించారు.



## వివిధ వరి రకాలపై అవగాహన కల్పించిన అగ్రికల్చర్ విద్యార్థులు

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 28 (జనం సాక్షి):**

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు..సౌమ్య రెడ్డి, లహరి రెడ్డి, శ్రీజ రెడ్డి, స్నేహ, శివాని నర్సాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామ రైతులకు వివిధ వరి రకాలపై గురువారం అవగాహన కల్పించారు. వచ్చే యాసంగి కాలంలో వివిధ వరి రకాలు, వాటి కాలపరిమితి, దిగుబడు లపై రైతులకు తెలియపరిచారు.

### దొడ్డు రకం:

**బతుకమ్మ-18047**
**రాజేంద్రనగర్-5**
**జగిత్యాల-1 (24423)**
**కూనవరం సన్నాలు 118**

**సన్న రకం:**

**తెలంగాణ సోన-15048**
**కూనవరం రైస్ -1(733)**
**తెలంగాణ వరి-3(21078)**
**కూనవరం వరి -2(1638)**

అనేక రకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ రకాలు కేవలం దిగుబడి పెంచడమే కాకుండా అగ్గితెగులు, ఉల్లికోడు, తెల్లదోమ ఇలాంటి మరెన్నో పురుగు మరియు వ్యాధులు తట్టుకునే శక్తి ఉంటాయని వివరించారు.

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

## వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రైతులు సేంద్రియ ఎరువులు వాడి ప్రకృతి వ్యవసాయం చేస్తే లాభ ధాయకమని, రైతులు ఎవరిపై ఆధార పడ వలసిన పనిలేదని వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి అన్నారు. నవంబర్ 28 నుండి 30వ తేది వరకు మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన రైతు పండగ కార్యక్రమానికి గురువారం వెంకట్ రెడ్డి హాజరై రైతు అవగాహన సదస్సులో ప్రసంగించారు. తన 50 సంవత్సరాల వ్యవసాయ అనుభవాలను రైతులకు విడమరచి చెప్పారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల అధిక దిగుబడి వస్తుందని, సేంద్రియ ఎరువులు వాడకం వల్ల తక్కువ దిగుబడి వస్తుందని రైతుల్లో ఉన్నది భ్రమ మాత్రమే అన్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటకు ప్రపంచ వ్యాప్తంగా మంచి



డిమాండు ఉందని, తాను పండిస్తున్న వరి ధాన్యం కిలో150 రూపాయలకు కొనుగోలు చేస్తారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా విటమిన్ ఎ, బి12 వంటి విటమిన్లను జోడించి పంటను సాగు చేయొచ్చన్నారు. మట్టితో మట్టి పురుగు మందు తయారు చేయవచ్చని, ప్రకృతి వ్యవసాయం ఏవిధంగా చేయాలో రైతులకు వివరంగా వివరిస్తానని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా మహిళా రైతు లావణ్య రమణా రెడ్డి మాట్లాడుతూ తాము ముందుగా రసాయన ఎరువులు వాడి వ్యవసాయం చేసేవారమని, పెట్టుబడి పోను కేవలం11 రూపాయలు మిగిలిందన్నారు. రసాయన ఎరువులను నమ్మి ఉన్న10 ఎకరాల భూమి అమ్ముకున్నమని తర్వాత ప్రకృతి వ్యవసాయం చేయడం ప్రారంభించామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అంతర పంటలు పండిస్తూ దాదాపు 30 రకాల పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ పంటను స్వయంగా మార్కెటింగ్ చేసి అమ్ముకుని లాభం పొందుతున్నమని, ఇప్పుడు 30 ఆవులు, అమ్మిన 10 ఎకరాల పొలాన్ని తిరిగి కొనుగోలు చేసి లాభసాటి వ్యవసాయం చేస్తున్నట్లు రైతులకు వివరించారు. కర్వెన రైతు తిరుపతయ్య మాట్లాడుతూ తాను అయిల్ పామ్ సాగు చేస్తున్నానని, నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించిందన్నారు.

# జిల్లాలో సుదీర్ఘంగా పనిచేయడం సంతృప్తినిచ్చింది



**బదిలీపై వెళ్తున్న డీఈవో గోవిందరాజులు**

**నాగర్ కర్నూల్, ఆర్సీ, నవంబర్ 28(జనంసాక్షి):**

సుదీర్ఘకాలంగా నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో పనిచేయడం ఎంతో తనకి ఎంతో సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళు_న్న డిఇఓ గోవిందరాజులు అన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ డిఇఓను ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు డీఈవోగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. గురువారం నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యతల నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను కలిసి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది డిఈఓ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి వ్యక్తికి మెరుగైన విద్య అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యా పరిరక్షణ కోసం తనతోపాటు కృషి చేసిన జిల్లా ఉపాధ్యాయ లోకానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నాగర్ కర్నూల్ లో పని చేసే అవకాశం రావడం, సమర్థవంతంగా, సుదీర్ఘ కాలంగా డిఇఓగా పని చేసిన మధురస్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రరావు, విజయ్ కుమార్, రాజిరెడ్డి, మురళి, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నిరంజన్, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దానయ్య, రాజేష్, ఆంజనేయులు, వెంకటయ్య, సురేందర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ అధికారులు సిబ్బంది శివ రత్నమ్మ, తిరుపతమ్మ, విష్ణు, వెంకటేశ్వర్లు శెట్టి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం!



- **రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు**
- **ప్రెస్మీట్లో మాట్లాడుతున్న చైర్మన్, వైస్ చైర్మన్**

**మానవపాడు, నవంబర్ 28 (జనం సాక్షి)**

రైతు సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఇచ్చినటువంటి మద్దతు ధరను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏ విధమైన సహాయం అందిస్తుంది. అనేదానిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రైతు సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో పంటల ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తుండడంతో తద్వారా మార్కెట్ అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. చెన్‌ల ద్వారా మార్కెట్ మంచి లాభాలు వచ్చినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేరే విధంగా మద్దతు ధరను ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిన్ని కృష్ణయ్య నాయుడు, సెక్రటరీ ఎల్లస్వామి పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ మండల కార్యవర్గం ఏకగ్రీవం

**మునిపల్లి,నవంబర్ 28(జనం సాక్షి):**





మునిపల్లి మండల టిఎస్ యూటిఎఫ్ మునిపల్లి మండల నూతన కార్యవర్గాన్ని గురువారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా నిరూపరాణి, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, ప్రగతి ప్రధాన కార్యదర్శిగామునేష్, కోశాధికారిగా రమేష్‌లు ఎన్నికైనట్టు యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు తెలిపారు.



# దీక్షా ధివస్ కోసం ముమ్మర ఏర్పాట్లు

**వనపర్తి, నవంబర్ 28 (జనంసాక్షి):**

నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో గల జిల్లా తెలంగాణ భవన్ వద్ద నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమం కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్ గౌడ్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ సభాస్థలిని పరిశీలించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు జరపుతున్న ఈ కార్యక్రమం కోసం స్టేజ్ అలంకరణ, అమరవీరుల స్థూపం,తెలుగుతల్లి విగ్రహం,కెసిఆర్ కాటౌట్, ఆనాటి ఉద్యమ స్మృతులు గుర్తు చేసేవిధంగా ఫోటో ప్రదర్శన తదితర ఏర్పాట్లను పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనం నందిమల్ల అశోక్, మైనారిటీ నాయకులు ముద్దసర్, ఆలీం, శివ, లక్ష్మణ్ తదితరులు పరిశీలించారు.



# రైతు సదస్సుకు తరలిన రైతులు

**చారకొండ, నవంబర్ 28 (జనంసాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లాలో అమిస్తాపూర్ లో గురువారం నిర్వహించిన రైతు సదస్సుకు మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి రైతు సోదరులు మండల వ్యవసాయ అధికారి తనుజ రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రైతు సదస్సులో రైతులకు వ్యవసాయ పరికరాలపై, వ్యవసాయ రంగంలో కొత్త సాగు విధానాలపై అవగాహన కల్పించారు. అన్ని కంపెనీల పెస్టిసైడ్, సీడ్స్ స్టాల్స్ చూడడం జరిగింది రైతు సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని ఏవో చెప్పారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ లు వంశీ, అనుష, మహేశ్వరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మి కింది బాలరాం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక కార్యాలయాన్ని సందర్శించిన ట్రైని ఐఏఎస్, ఐపీఎస్‌లు

**సదాశివపేట నవంబర్ 28(జనం సాక్షి)**

పట్టణ పురపాలక సంఘం కార్యాలయాన్ని గురువారం ఎంసీ హెచ్ఆర్డి హైదరాబాద్ లో ట్రైనీ కావస్తున్న 11మంది ఐఏఎస్, ఐపీఎస్ ,ఐఎఫ్ఎస్ అధికారులు సదాశివాపేట పురపాలక సంఘం కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయంలోని వివిధ సెక్షన్ అధికారులతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ఉబ చెరువుపై జరిగిన డెవలప్మెంట్ యాక్టివిస్ ను పరిశీలించి, అక్కడినుండి హనుమాన్ నగర్ కాలనీలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను సందర్శించి పట్టణంలో మంచినీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దాపూర్ కాలనీలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో విధుల్లో ఉన్న డాక్టర్ల పనితీరును అక్కడే ఉన్న పేషంట్లకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతాగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, టిపిఓ భాస్కర్, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, మున్సిపల్ మేనేజర్ ఉమేందర్ సింగ్ పాల్గొన్నారు.



## ముమ్మరంగా పాఠశాలలు తనిఖీ

**ఝరాసంగం, నవంబర్ 28 (జనం సాక్షి):**

మండల కేంద్రములోని కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం తహశీల్దార్ తిరుమలరావు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండుతున్న వంట సామాగ్రిని బియ్యం పరిశీలించారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని, అదేవిధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అన్నం మెత్తగా ఉంది వండడంలో నాణ్యతను పాటించాలని వంట చేసే సిబ్బందికి సుచించారు. హాస్టల్లో మంచినీళ్లు, విద్యుత్ సమస్య ఉందని విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ తెల్పడంతో సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలించడం లేదు కాబట్టి విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలిపారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శశికుమార్

**మునిపల్లి నవంబర్ 28( జనం సాక్షి)**



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం నవంబర్ 29న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అమరణ దీక్ష చేపట్టిన రోజు అని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిఆర్‌యస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దీక్ష దివాస్‌ను నిర్వహించనున్నామన్నారు. కేటీఆర్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని అందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి మండలంలోని కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు యువకులు భారీ ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.



## పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే

**మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 28 (జనంసాక్షి):**

మెదక్ జిల్లా హవెలిఘూపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పుస్తె మట్టెలను హవెలి ఘనపూర్ గ్రామ మాజీ సర్పచ్ మేకల సునీత సాయిలు ద్వారా వధువు పెళ్ళికి కు పుస్తెమట్టెలు పంపించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ మేకల సునీత సాయిలు పూసల లక్ష్మి కృష్ణ దంపతుల కూతురు వధువు హేమలత కు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా హవెలిఘనపూర్ గ్రామం తరపున మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్రారెడ్డి, కమ్మరి ఆంజనేయులు, గుండ సత్యనారాయణ,కుమ్మరి శేఖర్, మన్నె శ్రీనివాస్, పోచెందర్, శ్రీకాంత్, నాగరాజు, ఎరుకల కుమార్, కల్ల అరవింద్, పూసల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 28 (జనంసాక్షి):**



మెదక్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయి చెక్ ముకి సైన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ సభ ముఖ్య అతిథులు మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ చేతుల మీదగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలపై జన విజ్ఞాన వేదికాలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. శాస్త్రీయ ఆలోచనలు విద్యార్థి దశ నుంచి అలపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా మోసం చేసే వ్యక్తుల చేతులల అనాగరికలు వారికి విలువైన ప్రాణలు కోల్పోతున్నారని తెలిపారు. ఫారెస్ట్ యూనివర్సిటీ బాద్యులు మమత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చెకుముఖి లాగ స్పార్క్ అనే ఒక వెలుతురుతోని విద్యార్థి అడుగులు సైన్స్ వైపు వెళ్లాలని విద్యార్థులు చిన్నప్పటినుంచి శాస్త్రీ దృక్పథాన్ని డెవలప్ చేస్తూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో మొదటి స్థానంలో నిలుస్తారని, మార్పు అనేది మన కుటుంబ సభ్యుల నుంచి జరగాలని తెలిపారు. ప్రపంచం భయపడ్డ కరోనా సమయంలో డాక్టర్ల సహకారంతో ప్రజల తమ ప్రాణాలను కాపాడుకున్నారని అది సైన్స్ ద్వారానే సాధ్యమైందని తెలిపారు. అలాంటి ప్రపంచ విపత్తు నుండి కాపాడబడిన మనము, సైంటిస్టులు ప్రపంచాన్ని కాపాడే విధంగా తయార్ రావాలని ఉద్దేశంతో జన విజ్ఞాన వేదిక ఇలాంటి సభలు నిర్వహిస్తు ఉంటుందని విజ్ఞాన వేదిక జిల్లా కమిటీని అభినందించారు. జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ పాము కాటు వలన సమాజంలో కొంతమంది మంత్రం వేసే వారి దగ్గరకు పెళ్లి వారి అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. పాము కాటుకు మంత్రాలు ఉండవని జ్వరం వస్తే హాస్పిటల్లో పోవాలని తాయత్తు కట్టుకోవద్దని బాణావతులు ఉండవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 16 మండలాల నుండి 25 మంది గైడ్ టీచర్లు, 130 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జె వి వి సభ్యులు అశోక్ కుమార్, పండరి, ఏసు, ప్రవీణ్ ,ఉమామహేశ్వర్ చంద్రశేఖర్ కామేష్ కిరణ్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటలు పెంచండి

చింతల వెంకట్ రెడ్డి గురించి ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఏ పంట వేసినా అత్యధిక దిగుబడి తీయడంలో చింతల వెంకట్ రెడ్డి ఆదర్శంగా ఉంటారని కొనియాడారు. ఇతర దేశాల్లో ఎలాంటి పంటలు పండించి లాభం పొందుతున్నారు, కొత్త పంటల పై రైతులకు మూడు రోజుల సదస్సులో అవగాహన కల్పిస్తాంని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదృష్టం కొద్దీ పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, ఈ జిల్లాను వలసల జిల్లా కాకుండా వలసలు వచ్చే జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల్లో ప్రభుత్వం రూపొందిస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామన్నారు. అత్యంత లాభదాయకమైన పంట పామాయిల్ అని, దీనిని జంతువులు , చీడ పురుగులు నష్టం చేయవని, అందువల్ల పామాయిల్ పంటను రాష్ట్రవ్యాప్తంగా రైతులు సాగు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 117 స్టాళ్ళతో ఏర్పాటుచేసిన ఇంత గొప్ప రైతు సదస్సును ఇప్పటి వరకు తాను చూడలేదన్నారు. 2003-2004 ప్రాంతంలో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడం వల్ల వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసినా ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం సాహసోపేత నిర్ణయం తీసుకుంటూ వాటిని సాకారం చేసుకుంటూ ముదుకు పోతుందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ 2004 కంటే ముందు పాలమూరు జిల్లాలో పరిస్థితులు చాలా దుర్భరంగా ఉండేదని, 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలమూరు జిల్లాలో బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిలసాగర్ వంటి నీటి పారుదల ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తిచేయడం వల్ల జిల్లాలో సాగునీరు వచ్చిందన్నారు. దానిని కొనసాగించి ఇప్పుడు ప్రాజెక్టులు పూర్తి చేయడ తో పాటు, పాలమూరు రంగారెడ్డి ఫేజ్ -2 ప్రారంభించి, కాలువలు అన్ని పూర్తి చేస్తే మరో 10 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ అధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఇంకా నెలన్నర రోజుల ముందే మహబూబ్నగర్ జిల్లాలో రైతును రాజు చేయడానికి వ్యవసాయ పండుగ జరుపుకోవడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, సెరికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాష, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, జిల్లా ఎస్పీ డి. జానకి, డిసిసి బ్యాంక్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి , షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, నారాయణపేట శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

సిపిఆర్ ఏవిధంగా చేయాలో డాక్టర్లచే అవగాహన కల్పించారు. డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు అనేక రకాల కారణాలుంటాయని ఇందులో ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం లాంటివి ప్రధాన కారణాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాఇంటరైస్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్, దీపమాదియా, కొత్తకోట సిఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, మంజునాథ్ రెడ్డి, పెబ్బేరు ఎస్సై, హరిప్రసాద్ రెడ్డి, పెద్దమందడి ఎస్సై, యుగంధర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్ ఫ్రూట్ ఆఫీసర్ తేజ రూప్ సింగ్ ఉద్యోగులు,మరియు పోలీసు అధికారులు,సిబ్బంది, విద్యార్థులు, డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దీవస్‌కు తరలి రావాలి

తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న అమర నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని ...దీక్షకుమరొక్క సారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో దీక్షా దీవస్ కార్యక్రమాన్ని నిర్వహిద్దమన్నారు స్వరాష్ట్ర కల సాకారనికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేశుభదినమన్నారు ,విధి విధానాలపై కార్య కర్తలకు దిశా-నిర్దేశం చేశారు.కార్యకర్తలు నాయకులు పెద్ద యెత్తున తరలి వచ్చి దీక్షా-దీవస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్,సూరారం నర్సింలు, చిరువెళ్ళ ప్రసాద్, తాజా మాజీ సర్పంచ్‌లు సేనాది పతి, రవి కుమార్, వెంకటేష్ గౌడ్, కురుమ శ్రీశైలం, సా మ్యా నాయక్, ఉంలా నాయక్, జీవన్ రెడ్డి,గుంజరి ప్రవీణ్ కుమార్, జీవన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, తొంట వినయ్, సద్దాం, మాణయ్య, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు యువ నాయకులు పాల్గొన్నారు.

## రైతు పండుగకు 17 ఆర్టీసీ బస్సుల ఏర్పాటు

రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ప్రదర్శనలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , మంత్రి జూపల్లి కృష్ణారావు లు రైతుబంధు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని 15 మండలాల నుండి 17 ఆర్టిసి బస్సుల ద్వారా 850 మంది రైతులు తీసుకువెళ్లి ఉన్నట్లు తెలిపారు ఈ రైతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి



మక్తల్ నవంబర్ 28 (జనంసాక్షి)

మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూలే చౌరస్తాలో ఏర్పాటు మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి వివిధ ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎరుకలి హక్కుల పోరాట నాయకుడు వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పొల్లప్ప, దత్తాత్రేయ, బి.సి.ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు గౌడ్, కోశాధికారి రంగప్ప యాదవ్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్,బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, మహాత్మ జ్యోతిబాపూలే సంఘ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



మఖ్తల్ నవంబర్ 28 (జనంసాక్షి)

నేటి తరానికి మహాత్మా జ్యోతిబాపూలే ఆదర్శప్రాయుడని తెలుగు ఉపన్యాసకులు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అక్షర జ్యోతి బాపూలే అని, మధ్యయుగపు కాలంలోనే మూఢనమ్మకాలకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ సమాజాభివృద్ధికి విద్య మాత్రమే ఆయుధమని గ్రహించి ముఖ్యంగా స్త్రీ విద్యాభివృద్ధికి తన భార్య సావిత్రిబాయి పూలేని మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది ఎన్నో సమస్యలను,ఒత్తిడిలను అధికమించి స్త్రీల కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించి కింది వర్గాలకు విద్యా వ్యాప్తిని కల్పించిన మహనీయుడు పూలే అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శశికాంత్ గౌడ్, శివప్రసాద్, హరినాథ్ గౌడ్, సాయి కృష్ణ, ఆదిత్య, బన్నీ, భాను ప్రసాద్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణ, నవంబర్ 28 (జనం సాక్షి)

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల క్రాంతి కిరణం, నిమ్నవర్గాలకు చదువును చేరువచేసి స్వయంగా పాఠశాలలను స్థాపించిన మహా నాయకులు శ్రీ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా పూలే-అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కృష్ణ మండలం ముడుమల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల తరపున పూలమాలతో ఘనంగా నివాళి అర్పించి, వారి సేవలు కొనియాడడమైనది. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, విద్యార్థులు, యువజన సంఘాల బాధ్యులు తిమ్మప్ప, మహాదేవ్, తిరుమలేష్, రంగప్ప, బిటిఎమ్ సభ్యులు బి తిమ్మయ్య, సోఫి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మఖ్తల్ నవంబర్ 28 (జనంసాక్షి)

జ్యోతిరావు పూలే సేవలు మరువలేని అని జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసారి శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి పురస్కరించుకొని క్యాండిల్స్ తో నివాళులర్పించారు. అనంతరం ఈసరి శ్రావణ్ మాట్లాడుతూ దేశంలోని 92.5% ప్రజల బానిసత్వానికి కారణమైన బ్రాహ్మణవాద చట్టం మనువు అనే బ్రాహ్మణుడు చేత రాయబడిన మను స్మృతి అనేది మన అందరికీ తెలుసు. దీనివలన మన బహుజన సమాజం చదువుకు దూరమైంది. భారత దేశ సామాజిక పరివర్తనోద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే విద్యా ఉద్యమం ప్రారంభించి బహుజన కులాలకు సోయి కల్పించాడు. ఈ కార్యక్రమంలో బహుజన అన్ని రాజకీయ పార్టీలు నాయకులు, బహుజన ప్రజాసంఘాలు, బహుజన కుల సంఘాలు, బహుజన విద్యార్థి సంఘాలు, పూలే అభిమానులు పాల్గొన్నారు.



వీపనగండ్ల నవంబర్ 28 (జనంసాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గద్దల రాముడు మాట్లాడుతూ... కొందరు మహానుభావులు చనిపోయిన ప్రజల గుండెల్లో బతికే ఉంటారని అలాంటి గొప్ప మహానుభావులలో ఒకరైన మహాత్మా జ్యోతిరావు పూలే అందరి గుండెల్లో బతికే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్, వల్లభాపురం సాయిరాం, తప్పెట స్వాములు, మీసాల సహదేవుడు, రవి వర్మ, జొల్లు అశోక్, దయ్యపు మధు, దయ్యపు మౌలాలి, మీసాల శివ, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్, ఆర్సీ, నవంబర్ 28(జనంసాక్షి):

నాగర్ కర్నూల్ బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దెల సాయిబాబు, గణేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.





సదాశివపేట నవంబర్ 28(జనం సాక్షి)

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చింతా గోపాల్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను గుర్తు చేసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, టిఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, కొత్తగొల్ల సోమశేఖర్, పైతర సాయి కుమార్, దాకూరి అశోక్ గౌడ్, బీసీ సంఘం నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అధైర్య పడొద్దు

ఈ సందర్భంగా వారు కస్తూరిబా పాఠశాల సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్లలో వంట గదులు, స్టోర్ రూమ్‌లు, డైనింగ్ హాలు, మూత్రశాలలో మరుగుదొడ్లు, గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నేను ప్రకారం పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులతో విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడారు ధైర్యం చెందొద్దని పోటీపడి అనుకున్నది సాధించాలని,ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు విద్యపై దృష్టి సారించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఐఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్న ఎంతోమంది అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్నారు. సంక్షేమ వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలో కేజీబీవీలలో భోజనాల తయారీ కోసం వినియోగించే కారంపొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, పసుపు, గరం మసాలా, సాంబార్ పొడర్ లాంటి పొడులను రెడీమేడ్ వి వాడవద్దన్నారు. ఇక్కడే తయారు చేసుకోవాలని సూచించారు. పది రోజులపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంక్షేమ వసతిగృహాలు, కేజీబీవీ పాఠశాలలు, సంక్షేమ గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు వెంటనే బ్లాంకెట్లు , స్వెటర్లు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ను విద్యా కమిషన్ చైర్మన్ ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు విద్యార్థి సమస్యలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికను అందజేసి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు విద్య కమిషన్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంగారెడ్డి తాసిల్దార్ దేవదాస్, వార్డెన్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## దీక్షా దివస్ విజయ వంతానికి..'చలో సంగారెడ్డి'..!

న్యాల్ కల్, నవంబర్ 28,(జనం సాక్షి)

"కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో"..! అనే రణ నినాదంతో ప్రాణాలను ఫణంగా పెట్టి "కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష" చేపట్టిన నవంబర్ 29, దీక్షా దివస్ కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, తెలంగాణ వాదులు, యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్, మండల యువ అధ్యక్షుడు ఉమేష్ పాటిల్ (హుస్సేన్ నగర్) పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా, కంది గ్రామం, ఆర్డీవో కార్యాలయానికి ఎదుట నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు.

